క్లుప్తంగా

వినాయకుడికి వెండి శంఖం వితరణ

మధిర: మధిర పట్టణంలోని మెయిన్ రోడ్డులో ఉన్న శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయానికి రాళ్ల బండి నిర్మల బుధవారం వెండి శంఖాన్ని వితరణగా అందజేశారు. రాళ్లబండి వెంకటసుబ్బయ్య సిద్ధాంతి జ్ఞాపకార్థం వారి సతీమణి స్వామికి వితరణగా అందజేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ బాణాల శంకరాచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు హరి రవిశాస్త్రి, రాళ్లబండి నిర్మల కుటుంబ సభ్యులు రామకృష్ణ శాస్త్రి, బాల త్రిపుర సుందరి, చంద్రశేఖర్ శర్మ, రమా కల్యాణి, దేవి ప్రసాద్, సాయి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల నిరసన

కల్లూరు: సమస్యల పరిష్కారం కోసం గ్రామ పంచాయతీ కార్మికులు బుధవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఊడల కృష్ణమూర్తి, వజీర్ మియాలు మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం కోసం 34 రోజుల పాటు నిరవధిక సమ్మె చేస్తామని, ప్రభుత్వం ఇంత వరకు తమ సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు సుధాకర్, శ్రీను, చిన్ని, యశోధ, సీతమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగులు పంపిణీ

చింతకాని: మండలంలోని లచ్చగూడెం ఉన్నత పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రం దివ్యాంగ బాలబాలికలకు ఖమ్మం సెయింట్ మేరీస్ రిహాబిలిటేషన్ సెంటర్ స్వచ్ఛంద సంస్థ వారు అందజేసిన స్కూల్ బ్యాగులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహ్మద్ హుస్సేన్ బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిత కేంద్రంలో ప్రతి బుధవారం మండలంలోని దివ్యాంగ బాలబాలికలకు ఫిజియోథెరపీ సేవలను అందించటం హర్షనీయమని తెలిపారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి వెంకటేశ్వర్లు, ఫిజియోథెరపీ వైద్యురాలు వసంత, ఐఈఆర్పీలు కృష్ణారావు, దస్లీ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

వైరా: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతీ ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, కమిషనర్ వెంకటేశ్వర్లు సూచించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీ పరిసరాలను శుభ్రం చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి వేడుకలను పురస్కరించుకోని మున్సిపాలిటీలో వార్డుల వారీగా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అంతకు ముందు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.

ఆర్థిక సాయం

కొణిజర్ల: అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు జయవిలసిని డైరెక్టర్ కుంచపు రాంబాబు బుధవారం రూ.40 వేల ఆర్థిక సాయం అందించాడు. మండలంలోని తీగల బంజరు గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న నూనవత్ మురళికి రూ.20 వేలు, అనారోగ్యంతో మృతి చెందిన మధర్‌బీ కుటుంబానికి రూ.10 వేలు, నునావత్ జాంకీ కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అబ్దుల్‌బీ, మాజీ ఎంపీటీసీ మీటు నాయక్, దాదా సాహెబ్, ఉపసర్పంచ్ పద్మ, బానోత్ రాజేష్, గోపి, చంద్రు, ఖాధర్‌బాబు, రాంబాబు పాల్గొన్నారు.

12వ రోజుకు చేరిన రిలే దీక్షలు

సత్తుపల్లిరూరల్: పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని కోరుతూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సత్తుపల్లి తహసీల్ ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం 12వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా మండల ఇన్‌చార్జ్ గొల్లమందల ముత్తారావు మాట్లాడుతూ.. పార్లమెంట్ సమావేశాలు మరో రెండు రోజులే ఉన్నందున ఈలోగా ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని, లేని పక్షంలో దీక్షలు విరమించుకొని రాస్తారోకోలు, ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. నాయకులు గోళ్లమూడి శ్రీనివాసరావు, పరిగడుపు లక్ష్మణ్, తాళ్ల అర్జున్, జానపాటి అశోక్, సింగిశాల రామకృష్ణ, అంబోజు నాగేశ్వరరావు, రామకృష్ణ, సుగుణమ్మ, మేరీ పాల్గొన్నారు.

తనికెళ్లలో చోరీ

కొణిజర్ల: రైస్‌మిల్లు నిర్మించేందుకు తీసుకొచ్చిన సామగ్రిని చోరీకి గురైన సంఘటన మండలంలోని తనికెళ్లలో మంగళవారం రాత్రి జరిగింది. నిర్మాణదారుడు తొగరు లవన్‌నాద్ తెలిపిన వివరాల ప్రకారం. తుమ్మలపల్లి మెయిన్‌రోడ్డు పక్కన ముత్యాలమ్మ గుడి సమీపంలో నూతనంగా రైస్‌మిల్లు నిర్మించేందుకుగాను నిర్మాణానికి కావాలసిన సామగ్రిని సిద్ధం చేసుకున్నారు. వీటికి కాపలాగా తనికెళ్ల వడ్డెర కాలనీకి చెందిన బత్తుల ఎర్రయ్య ఉన్నాడు. బుధవారం ఉదయం నిర్మాణ స్థలానికి వెళ్లి చూడగా సామగ్రి కొంత మాయం అయింది. ఫౌండేషన్ ప్లేట్స్ 5 క్వింటాళ్లు, వెల్డింగ్ మిషన్, వెల్డింగ్ రాడ్స్ తదితర వస్తువులు మాయం అయ్యాయని వీటి విలువ రూ. 1.50 లక్షలు ఉంటుందని తెలిపారు. ఈ సంఘటనపై కొణిజర్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

అతి వేగంతో అనర్థం !

- రోడ్డు ప్రమాదాలపై అవగాహన అవసరం
- డ్రంక్ అండ్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్న పోలీసులు
- జాగ్రత్తలు పాటించని వాహనచోదకులు


ముదిగొండలో ఆటో డ్రైవర్లకు, వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఖమ్మం రూరల్ ఏసీపీ బస్వారెడ్డి (ఫైల్)

ముదిగొండ: వేగం వద్దు.. ప్రాణం ముద్దు అని పలుమార్లు చెబుతున్నా పెడచెవిన పెట్టి మరీ వేగంగా ప్రయాణిస్తున్నాం. రోజు రోజుకు వాహనాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నాయి. ప్రతీ మనిషి కాలానికంటే సమయానికే ఎక్కువ విలువ ఇస్తున్నాడు. ఇష్టారాజ్యంగా అతి వేగంగా వాహనాలను నడపడంతో ప్రమాదాలు పెరుగుతున్నాయి. రోడ్డు ప్రమాదాలను నివారించాలనే లక్ష్యంతో ఆటంకం లేని సురక్షిత వాహన ప్రయాణం చేసే దిశగా పోలీసు యంత్రాంగం కృషి చేస్తోంది. గ్రామాల వారీగా పోలీసులు పెట్రోలింగ్‌లు, బ్లూకోర్టు, కానిస్టేబుళ్ల పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు.

ప్రమాదాలకు గల కారణాలు..

- వాహనాలను మితిమీరిన వేగంతో నడపడం వలన అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నాయి.
- టైర్లు పగిలి, ఎదుటి వాహనాలను ఢీ కొట్టటం, సడన్ బ్రేకులు వేయటం లాంటివి కారణాలు ప్రమాదాలకు కారణం అవుతున్నాయి.
- ప్రధాన హెడ్‌లైట్లు ఎక్కువ వెలుతురు కోసం బిగించటంతో ఎదురుగా వచ్చే వారికి కనిపించక వాహనాన్ని ఢీ కొడుతున్నారు. ఒక్కో వాహనానికి, ఆటోకి నాలుగు, రెండు హెడ్ లైట్లు బిగించి వాహనాలు నడుపుతున్నారు. కారణంగా ఎదుట వారికి డ్రైవర్లకు రోడ్డు సరిగా కనిపించటం లేదు. వాహనదారులు హెడ్‌లైట్లు, పార్కింగ్ లైట్లు వేసుకుని నిధానంగా వెళ్లాలి.
- వర్షాకాలంలో చక్రాలు జారుతుంటాయి. సడన్ బ్రేకులు వేస్తే ప్రమాదాలు జరుగుతున్నాయి.
- నిద్ర మత్తులో వాహనాలు నడపొద్దని, తప్పనిసరి అయితే రాత్రి 12 గంటల వరకు మాత్రమే ప్రయాణించి విశ్రాంతి తీసుకోవాలి పోలీసులు తెలియజేస్తున్నారు.
- ఒంటి చేతితో వాహనాన్ని నడపడం, మరో చేతితో చిరుధాన్యాలు తినటం, కూల్‌డ్రింక్‌లు, ధూమపానం చేయటం ఫోన్‌లో మాట్లాడటం ప్రమాదాలకు కారణాలు అవుతున్నాయి.
- సీటు బెల్టు పెట్టుకోకపోవటం వలన ఎదుటి వాహనాన్ని ఢీ కొన్నప్పుడు గాలి బుడగలు తెరుచుకోకపోవడంతో చిన్న ప్రమాదం జరిగినా, మృత్యువాత పడుతున్నారు. ప్రతి ఒక్కరూ సీటు బెల్టు ధరించాలి.

నిత్యం తనిఖీలు చేస్తున్నాం..



ప్రధాన రహదారిపై వాహనాలు అతి వేగంగా వెళ్లకుండా, చర్యలు తీసుకుంటున్నాం. నిత్యం తనిఖీలు చేపట్టి సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధిస్తున్నాం. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తున్నాం. మైనర్లు ద్విచక్రవాహనాలు నడిపితే కేసు నమోదు చేసి వాహనం సీజ్ చేస్తాం. ప్రతి ఒక్కరూ తగిన పత్రాలతో లైసెన్స్‌లు కలిగి ఉండి వాహనాలు నడపాలి.

– గజ్జెల నరేష్, ఎస్సై, నేలకొండపల్లి

అవగాహన అవసరం..



రోడ్డు ప్రమాదాల గురించి పోలీసు శాఖ ద్వారా అవగాహన సదస్సులు నిర్వహిస్తే చాలా మందిలో మార్పు కనిపిస్తుంది. మద్యం తాగి వాహనాలు నడపడం వలన కలిగే నష్టాలను వివరించాలి. ముదిగొండ మండలంలో రోడ్లు కూడా గుంతలు పడి అధ్వానంగా ఉండడంతో ఎక్కువగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రతీ రోజు తనిఖీలు నిర్వహించి.. చిన్నపిల్లలు వాహనాలు నపడకుండా చూడాలి.

– యరబోలు వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచ్, మాదాపురం

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు


క్రాంతి ఫైర్ వర్క్ షాపును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

సత్తుపల్లి: సత్తుపల్లి మండలంలోని బుగ్గపాడు, యాతాలకుంట, కల్లూరు మండలం చిన్నకోరుకొండి గ్రామాలలో అభివృద్ధి పనులకు రూ.5.25 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుగ్గపాడు నుంచి యాతాలకుంట గ్రామం వరకు బీటీరోడ్డు, యాతాలకుంట బ్రిడ్జికు రూ.3.75 కోట్లు, కల్లూరు మండలం చిన్నరుకొండి గ్రామంలో అంతర్గత రహదారికి రూ.1.50 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తూ నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ధన్యవాదాలు తెలిపారు.

ఫైర్ వర్క్ షాపు ప్రారంభించిన ఎమ్మెల్యే..

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి పట్టణంలోని కాకర్లపల్లిరోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన క్రాంతి ఫైర్ వర్క్ షాపును ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, కౌన్సిలర్ వీరపనేని రాధిక, వీరపనేని బాబి, కృష్ణ చైతన్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, శ్రీనివాసరావు, అంకమ రాజు, ఛాంద్‌పాషా, ప్రసాద్, అనీల్ పాల్గొన్నారు.

సెమినార్‌ను జయప్రదం చేయండి


ఎర్రుపాలెం: మాట్లాడుతున్న మద్దాల ప్రభాకర్

మధిరరూరల్/ఎర్రుపాలెం: భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డీవైఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఈ నెల 23, 24 తేదీల్లో ఖమ్మంలోని మంచికంటి ఫంక్షన్‌హాలులో జిల్లా విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతుల ప్రారంభం సందర్భంగా మణిపూర్ మారణ కాండ – దేశ రాజకీయం ముఖచిత్రం అనే అంశంపై నిర్వహించనున్న సెమినార్‌ను విజయవంతం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్ కోరారు. మధిరరూరల్ మండలంలోని మల్లవరం, సిరిపురం, కృష్ణాపురం గ్రామాల్లో డీవైఎఫ్ఐ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో సెమినార్ కరపత్రాలను ఆవిష్కరించారు. అదే విధంగా ఎర్రుపాలెం మండలంలోని బుధవారం మండలకేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో డీవైఎఫ్ఐ మండల అధ్యక్షుడు దివ్వెల వీరాంజనేయులు పాల్గొని మాట్లాడుతూ.. సెమినార్‌కు ప్రముఖ రాజకీయ విశ్లేషకులు ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్, బిగ్ టీవీ ఎడిటర్ ఇన్ చీఫ్ పీవీ శ్రీనివాసరావు వక్తలుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రామిశెట్టి సురేష్, సామినేని మహేష్, జువ్వ హుస్సేన్ రావు, కొండేపాటి నరేంద్ర, దేవరకొండ రామకృష్ణ, నరేష్, మాధవ వినయ్, జింకల తేజ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన

పెనుబల్లి: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణ్ మాసోత్సవాల్లో భాగంగా బుధవారం ఐసీడీఎస్ ఏసీడీపీఓ మెహరున్నీషా బేగం బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. మండలంలో లంకపల్లి సర్కిల్ పరిధిలోని రామచందర్‌రావుబంజర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీడీపీఓ మెహరున్నీషాబేగం మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రంలో సరఫరా చేస్తున్న గుడ్లు అందరూ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాణి, సూపర్‌వైజర్ మహాలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ విజయకుమారి, శిరోమణి, అంజమ్మ, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఏసీడీపీఓ మెహరున్నీషా బేగం

బొజ్జ గణపయ్యలకు పూజలు


మసీద్‌రోడ్ గణపతికి పూజలు చేస్తున్న ఏసీపీ రామానుజం, కౌన్సిలర్ ప్రసాద్

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని వాడవాడలా కొలువు దీరిన బొజ్జగణపయ్యలకు భక్తులు బుధవారం విశేష పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మసీద్ రోడ్ గణపతిని ఏసీపీ రామానుజం, కౌన్సిలర్ మట్టా ప్రసాద్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తల్లాడ: మండలంలో నూతనకల్‌లో గణేష్ మండపం పలువురు దంపతులు పీటలపై కూర్చొని వివిధ రకాల పత్రితో పూజలు చేసి ఉండ్రాళ్లు, పలు రకాల పదార్థాలను స్వామికి సమర్పించారు.

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని లీలా సుందరయ్యనగర్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చిన్నారులు విచిత్ర వేషధారణలు ధరించడంతో పాటు సాంస్కృతిక నృత్యాలతో అలరించారు. ప్రతిభ కనబర్చిన చిన్నారులకు ఉత్సవ కమిటీ సభ్యులు బహుమతులు అందజేశారు.

ఘనంగా గణేష్ నిమజ్జనం..


గణేష్ నిమజ్జనంలో న్యూలక్ష్మీపురం కేజీబీవీ పాఠశాల విద్యార్థినులు

ముదిగొండ: మండలంలోని న్యూలక్ష్మీపురంలోని కేజీబీవీ బాలికల ఆశ్రమ విద్యాలయంలో గణేష్ నవరాత్రులు సందర్భంగా ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో మూడోరోజు బుధవారం విద్యార్థినులు, ఉపాధ్యాయులు పత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థినులు కోలాటాలతో, భక్తిశ్రద్ధలతో వినాయకుడిని నిమజ్జనానికి తరలించారు.

స్వరాష్ట్రంలోనూ నిరుద్యోగ సమస్యే..

సత్తుపల్లిటౌన్: తెలంగాణ స్వరాష్ట్రం సాధించుకున్నప్పటికీ నిరుద్యోగ సమస్య తప్పటం లేదని పీవైఎల్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి వై.పుల్లయ్య విమర్శించారు. స్థానిక నీలం రామచంద్రయ్య భవనంలో బుధవారం జరిగిన డివిజన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నీళ్లు, నిధులు, ఉద్యోగాల పేరు చెప్పి ప్రభుత్వం ప్రజలను మోసగిస్తుందని ఆరోపించారు. అక్టోబర్ 1న నేలకొండపల్లిలో పీవైఎల్ జిల్లా మహాసభలు జరుగుతాయని తెలిపారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు గంటా శ్రీనివాసరావు, కె.శ్రీనివాస్, ఎ.శరత్, కొర్సా వెంకటేష్ పాల్గొన్నారు.

సమాన పనికి.. సమాన వేతనం ఇవ్వాలి

సత్తుపల్లిటౌన్: సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల వేతనంతో పాటు ఇతర సమస్యలు పరిష్కరించాలని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ యాకూబ్‌షావలి డిమాండ్ చేశారు. బుధవారం జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మొదటి కేటగిరి వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. పోరాటంతోనే సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కోశాధికారి పుల్లయ్య, శరత్ పాల్గొన్నారు.

రామిరెడ్డి చిత్రపటానికి నివాళి

ఎర్రుపాలెం: కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ మాజీ అధ్యక్షుడు, స్వర్గీయ గుర్రాల రామిరెడ్డి చిత్రపటానికి పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నివాళి అర్పించారు. బుధవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రామిరెడ్డి 14వ వర్ధంతిని నిర్వహించారు. పార్టీకి రామిరెడ్డి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బండారు నర్సింహారావు, కడియం శ్రీనివాసరావు, బండ్ల ఆత్మప్రసాద్, మల్లెల లక్ష్మణరావు బుర్రా నారాయణ, అనుమోలు వెంకటకృష్ణారావు, అయిలూరి రంగారెడ్డి, షేక్ షాబాష్, దేవరకొండ శ్రీనివాసరావు, గుడేటి బాబురావు, నల్లమోతు ప్రభాకర్, దేవరకొండ అనిల్‌కుమార్, వై శ్రీనివాసరావు, పగిడిపల్లి స్వామి, నంద్రు బాబురావు తదితరులు ఉన్నారు.

రైతులకు రుణాలు పంపిణీ

ఎర్రుపాలెం: మండలంలోని పెద్దగోపవరం సొసైటీ పరిధిలోని కొత్త సభ్యులు 32 మందికి రూ.25 లక్షల మేరకు రుణాలను మండల కేంద్రంలోని కోఆపరేటివ్ బ్యాంకు కార్యాలయంలో సొసైటీ చైర్మన్ అనుమోలు సాంబశివరావు డీసీసీబీ మేనేజర్ మగినం వీరభద్రరావులు పంపిణీ చేశారు. అదే విధంగా 440 మంది రైతులకు రుణమాఫీ నగదు అందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ నాగలక్ష్మి, భానుప్రియ, సీఈఓ వీరారెడ్డి, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

తాగునీటి బోరు ప్రారంభం

బోనకల్: మండలంలోని చిన్నబీరవల్లి గ్రామంలో హోప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంచినీటి బోరును జెడ్పీటీసీ మోదుగు సుధీర్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల అవసరాల నిమిత్తం అనేక గ్రామాల్లో హోప్ స్వచ్ఛందసంస్థ తమ సొంత ఖర్చులతో బోర్లను వేయించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఎర్నెస్ట్‌పాల్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సకల వర్గాల సంక్షేమానికి పెద్దపీట


కలకోటలో పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న జెడ్పీచైర్మన్ కమల్‌రాజ్

బోనకల్: సకల వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ అన్నారు. మండలంలోని కలకోట గ్రామంలో బుధవారం రాత్రి పలు పార్టీల నుంచి 40 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కమల్ రాజు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ చేస్తున్న పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి పెద్ద ఎత్తున చేరుతున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో మధిర గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బందం శ్రీను, మండలాధ్యక్షుడు చేబ్రోలు మల్లిఖార్జున్, ఇటికాల శ్రీనివాసరావు, గద్దల వెంకటేశ్వర్లు, జంగా రవి తదితరులు పాల్గొన్నారు.

బీఎంఎస్‌లో చేరికలు


బీఎంఎస్ సంఘం కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న కొత్తగూడెం ఏరియా కార్యదర్శి పి.మాధవ్ నాయక్

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి జేవీఆర్ ఓసీలో కొత్తగూడెం ఏరియా బీఎంఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఉద్యోగులు, కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీఎంఎస్ సంఘం కొత్తగూడెం ఏరియా కార్యదర్శి పి.మాధవ్ నాయక్, ప్రధాన కార్యదర్శి టీఎస్ పవన్‌కుమార్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈపీ ఆపరేటర్లు, ఇతర ఉద్యోగులు వివిధ సంఘాల నుంచి బీఎంఎస్‌లో భారీగా చేరారు. యు.శ్యాంసుందర్, మల్లారెడ్డి, జి.శ్రీకాంత్, ఎండీ చారి, శ్రీనివాస్, ఎస్.శ్రీనివాస్, రమేష్, అయితా రవి ఈపీ ఆపరేటర్లు, శ్రవణ్, డి.వెంకటేశ్వర్లు, ఎల్లయ్యలు బీఎంఎస్ విధానాల పట్ల ఆకర్షితులై గేట్ మీటింగ్‌లో బీఎంఎస్ సంఘంలో చేరారు. ఈ సందర్భంగా పి.మాధవ్‌నాయక్ మాట్లాడుతూ.. బీఎంఎస్‌లో చేరిన ప్రతి కార్మిక బంధువులందరికీ అన్ని వేళలా మీకు బీఎంఎస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు మొగిలిపాక రవి, ఏరియా కార్యదర్శి వి.నాగప్రసాద్, జేవీఆర్ ఓసీ కార్యదర్శి వినయ్, సింగరేణి పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు అల్లి ప్రకాష్, రాజమౌళి, భీమా పాల్గొన్నారు.

బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి


మధిర: శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంఈఎఫ్ నాయకుడు ఏసూక మాదిగ

మధిర/చింతకాని: ఎస్సీ వర్గీకరణ బిల్లుకు పార్లమెంటు సమావేశాల్లో చట్టబద్ధత కల్పించాలని మాదిగ ఉద్యోగ సమాఖ్య (ఎంఈఎఫ్) జిల్లా నాయకులు పార్శపు ఏసూక మాదిగ, టీడీపీ మండలాక్షుడు తాజుద్దీన్ తెలిపారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మధిర, చింతకాని తహసీల్ ఎదుట చేపట్టిన సమ్మెకు బుధవారం వారు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇప్పటికైనా రాజకీయ పార్టీలు మౌనం వీడి, చిత్తశుద్ధి ఉంటే చివరి పార్లమెంటు సమావేశాల్లో వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు హనుమంతరావు మాదిగ, దేవదాసు, శ్రీను మాదిగ, పవన్ కల్యాణ్, పుల్లయ్య, రాజారత్నం, స్వామి, టీడీపీ మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు, నాయకులు గోపాలరావు, రామారావు, పానకాలు, ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్, మండల కన్వీనర్ ఉపేందర్, కోకన్వీనర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల క్రీడలు ప్రారంభం


వైరా: క్రీడలను ప్రారంభిస్తున్న ఎంఈఓ వెంకటేశ్వర్లు



సత్తుపల్లి: సదాశివునిపాలెం జెడ్పీ పాఠశాలలో..

వైరా: వైరాలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో బుధవారం మండల స్థాయి క్రీడ పోటీలను ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ప్రిన్సిపాల్ రత్నమాల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు మాధవరావు, రంగారెడ్డి, అరుణశ్రీ, శ్రీనివాస్‌రెడడ్డి, ఆదర్శ, విజయ్, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, రంజాన్, సత్యనారాయణ, రవికుమార్, హేమమాలిని, తులసి, దుర్గ, అనూష, రాజేశ్వరి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లి: మండలంలోని సదాశివునిపాలెం జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో జరిగిన మండల స్థాయి క్రీడా పోటీలలో సత్తుపల్లి చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. అండర్–14 బాలుర విభాగంలో, ఖోఖో రన్నరప్‌గా నిలిచారు. లాంగ్‌జంప్, షాట్‌పుట్, 100మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానంలో నిలిచి త్వరలో జరిగే జోనల్ స్థాయి క్రీడలకు వివిధ అంశాలలో 14 మంది విద్యార్థులు ఎంపికై న ప్రత్యేకంగా నిలిచారు. ప్రతిభచూపిన విద్యార్థులను ప్రిన్సిపాల్ వై.మురళీకృష్ణ, డైరెక్టర్స్, పీఈటీలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

కల్లూరు: కల్లూరు మండల పాఠశాలల క్రీడలు బుధవారం ప్రారంభమయ్యాయి. మొత్తం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల నుంచి 330 మంది విద్యార్థులు పాల్గొన్నారు. బాలుర విభాగంలో కోకో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ నిర్వహించడం జరిగింది. గురువారం బాలికలకు ఆటల పోటీలు నిర్వహిస్తారు. పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీడీఓ బి.రవికుమార్, ఎంఈఓ దామోదర ప్రసాద్, జెడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, రైతు సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, ప్రతిభా విద్యాసంస్థల డైరెక్టర్ లక్కినేని ప్రసాద్, జోన్ ప్రచార కార్యదర్శి శ్రీనివాసరావు, పీడీ పీవీ సత్యనారాయణరెడ్డి, లక్ష్మీ నరసయ్య, పసుపులేటి వీరరాఘవయ్య, కాటేపల్లి రజినీకాంత్, లయన్స్‌క్లబ్ బాధ్యులు సురేష్, సత్యనారాయణ, అప్పలనాయుడు పాల్గొన్నారు.

పాఠశాలల్లో 'స్వచ్ఛతా హీ సేవా'


కల్లూరు: విద్యార్థులకు వకృత్వ పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

కల్లూరు/కల్లూరురూరల్/వైరారూరల్: కల్లూరులోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో, రూరల్ మండలంలోని చెన్నూరులో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో, వైరారూరల్ మండలంలోని గన్నవరం జెడ్పీ పాఠశాలలో బుధవారం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. క్విజ్, వకృత్వ పోటీలు నిర్వహించారు. సాంస్కృత కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి.రవికుమార్, ఈఓ సీహెచ్ కృష్ణారావు, ప్రిన్సిపల్ శ్రీలత, హెచ్‌ఎంలు కృష్ణమోహన్, కూరకుల సైదయ్య, గ్రామ సర్పంచ్‌లు లక్ష్మికాంతమ్మ, విజయలక్ష్మి, ఎంపీటీసీ సౌజన్య, ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, రఘు, పంచాయతీ కార్యదర్శులు నాగశేషారెడ్డి, నాగశ్రీ భవాని, రామకృష్ణస్వామి, కళావతి, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యాసరచన, క్విజ్ పోటీలు

సత్తుపల్లిరూరల్: గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉత్సవ సత్తుపల్లి మండలం రేజర్ల ఉత్సవ కమిటీ వివిధ అంశాలపై నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీలలో మిస్ట్ విద్యార్థులు ప్రతిభ చూపారు. ఈ పోటీలలో సత్తుపల్లిలోని ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్, డిగ్రీ కళాశాలలు, ఇంజనీరింగ్ విద్యార్థులు సుమారు 500 మంది పాల్గొన్నారు. వీరిలో 105 మందిని తుది వ్యాసరచన పోటీకి ఎంపిక చేసి వారికి బుధవారం తుది వ్యాసరచన పోటీ నిర్వహించగా మిస్ట్ కళాశాల విద్యార్థిని ఎం.షణ్ముక(బీటెక్) మొదటి బహుమతిని గెలుపొందటం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ చలసాని హరికృష్ణ తెలిపారు. క్విజ్ పోటీలో 12 కళాశాలల విద్యార్థులు పాల్గొనగా ఇందులో మిస్ట్ కళాశాలకు చెందిన ఆరుగురు విద్యార్థుల టీమ్ మొదటి బహుమతిని ఎం.షణ్ముకి, కె.శ్రీవర్షిణి, కె.పూజిత, ఎం.రుద్రనందు, జె.అజయ్, ఎ.శ్రీనివాస్ ఉన్నారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హరికృష్ణ, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాంబశివరావు, చైర్మన్ సత్యనారాయణ, ఇంజనీరింగ్ డీన్ జకీర్ హుస్సేన్, డిప్లమోడీన్ డాక్టర్ రామచంద్రరావు, రామకృష్ణారెడ్డి అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

నగదు బదిలీ చేయాలి

కారేపల్లి: గొర్రెల పంపిణీ పథకంలో లబ్ధిదారులకు నగదు బదిలీ చేయాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా నాయకుడు కొండెబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని మాణిక్యారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. గొర్రెల పంపిణీ పథకంలో లబ్ధిదారుల వాటాను అప్పులకు తెచ్చి కట్టారన్నారు. పలు డిమాండ్లపై ఈ నెల 22న ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకందారుల సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు మల్లయ్య, కొండయ్య, నాయకులు లింగయ్య, శ్రీను, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, పుల్లయ్య, యాకయ్య, నర్సయ్య, ఉపేందర్ పాల్గొన్నారు.

25 నుంచి ఆశవర్కర్ల సమ్మె

ఏన్కూరు: ఈ నెల 25 నుంచి ఆశవర్కర్లు రాష్ట్ర వ్యాప్త సమ్మె చేస్తున్నట్లు సీఐటీయూ మండల కార్యదర్శి ఏర్పుల రాములు తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారి రాములకు బుధవారం వినతిపత్రం అందించారు. ఆశావర్కర్లు అనురాధ, రజిత, భవాని పాల్గొన్నారు.